అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్మానం



సన్మానిస్తున్న వద్దేపల్లి రాజేశ్వరరావు తదితరులు

కూకట్‌పల్లి: అంబేడ్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న మేధావులను, విద్యావంతులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు సన్మానించారు. కేజీ రెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఆర్అండ్‌డీ డీన్ లాడే జయహరి, వ్యాపారవేత్త కొమ్ము సత్తయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పోతరాజు హేమలత, న్యాయవాది సింగురి శిల్ప, న్యాయవాది బి. శరలను సన్మానించారు. అనంతరం దయార్‌గూడలో జరిగే నిరంతర నిత్యమాల కార్యక్రమంలో పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్ఞానజ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, జిల్లా నాయకులు జక్కుల వినయ్, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, మహేష్, ఈరంటి సాయి కుమార్, సంతోష్ గుప్తా, రమణారెడ్డి, దుర్గేశ్వర్‌రావు, శేఖర్, రామకృష్ణచారి, అంబేడ్కర్ సంఘం సభ్యులు, బస్తీ నాయకులు పాల్గొన్నారు.

తులసీనగర్ సంక్షేమ సంఘం సమావేశం



రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న కాలనీ అధ్యక్షుడు

మోతీనగర్: తులసీనగర్ సంక్షేమ సంఘం విస్తృతస్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో తులసీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సామ కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు మూడుసార్లు అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేశానన్నారు. మే 11న సమావేశమై ఎన్నికల అధికారులను ఎన్నుకొని.. వారి ఆధ్వర్యంలో ఎన్నికలకు వెళ్లాలని తీర్మానించటం జరిగిందన్నారు. అనంతరం తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. సమావేశంలో సాంబయ్య, బంగారు, సురేష్, శ్రీనివాస్, సూర్యచంద్ర, శేఖరాచారి, సత్తమ్మ, విజయ్, అంకిత్, మోహన్, ఎల్లయ్య, సత్యారెడ్డి, సురేందర్, రేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



భీం రావు (ఫైల్)

మూసాపేట: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఎల్లమ్మబండకు చెందిన బి. భీం రావు (43) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నెల క్రితం భార్యతో గొడవ పడి బయటకు వెళ్లాడు. మళ్లీ అయిదు రోజుల క్రితం ఎల్లమ్మబండకు వచ్చి ఆటో మరమ్మతుల కోసం 500 కావాలని భార్యను అడిగి తీసుకున్నాడు. మంగళవారం భార్యకు ఫోన్ చేసి ఇంటికి రావాలా? వద్దా ?అని అడగ్గా.. మందు తాగితే ఇంటికి రావద్దని, తాగకపోతే రమ్మని భార్య చెప్పింది. గత సంఘటనల గురించి ఆలోచిస్తూ కేపీహెచ్‌బీకాలనీలోని లోధా అపార్టుమెంట్ ఎదురుగా ఉన్న నిర్మానుష్య ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రోడ్డుపై ఆటో ఉండటంతో స్థానికులు చూసి 100కు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని భార్య శివలింగకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె విరమణ

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూహెచ్‌లో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మెను తాత్కాలికంగా విరమించారు. తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్‌ను బుధవారం కాంట్రాక్ట్ అధ్యాపకుల ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందించారు. చైర్మన్ అన్ని విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లను సంప్రదించి, వారు సంబంధిత యూనివర్సిటీల ధర్నా ప్రాంగణాలకు వెళ్లి ప్రభుత్వ తరఫున స్పష్టమైన హామీ ప్రకటించాలని సూచించారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల హామీలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందని, కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ రాష్ట్ర కో ఆర్డినేటింగ్ కమిటీ ఉద్యమాన్ని నిరవధిక సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సురేష్ నాయక్, అధ్యాపకులు, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, రెక్టార్ డా. విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిమ్మరసం ఇచ్చి సమ్మెను తాత్కాలికంగా విరమింపజేశారు.

పదిలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

- మండల టాపర్‌గా మూసాపేట బాలికల పాఠశాల విద్యార్థిని సోనియా
- ఫలితాల్లో బాలికలదే హవా

మూసాపేట: కూకట్‌పల్లి మండల పరిధిలో 876 మంది పరీక్షలు రాయగా 659 మంది ఉత్తీర్ణులయ్యారు. 75.23 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కిషన్ తెలిపారు. మూసాపేట జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని జే. సోనియా 579 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన సీహెచ్ త్రివేణి 572 మార్కులతో ద్వితీయర్యాంక్, శంషీగూడ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ద్రాక్షాయణి 564 మార్కులు సాధించి తృతీయ టాపర్‌గా నిలిచారు. మండల పరిధిలోని అత్యధికంగా బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

- బాలానగర్ మండల పరిధిలో 314 మందికి 243 మంది ఉత్తీర్ణత సాధించారు. హస్మత్‌పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శివనందిని 563 మార్కులు సాధించి టాపర్‌గా, ద్వితీయ టాపర్‌గా హస్మత్‌పేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని టి. రితిక 558, తృతీయ టాపర్‌గా బాలానగర్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ప్రజ్వలిక 543 నిలిచింది.
- మూసాపేటలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో 167 మంది విద్యార్థులకు 124 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. జే. సోనియా 579 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ద్వితీయ టాపర్‌గా సిహెచ్. త్రివేణి 572, తృతీయ టాపర్‌గా హారిక 560 నిలిచారు. గౌతమికి 550 మార్కులు, అంకితకు 544 మార్కులు, పూజితకు 531 మార్కులు వచ్చాయి.
- మూసాపేట బాలుర ప్రభుత్వ పాఠశాలలో 64 మంది పరీక్షలకు హాజరు కాగా.. 39 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎల్. పవన్ 519 మార్కులు, ఎల్. భాస్కర్ 511 మార్కులు, ముస్కాన్ 503 మార్కులు సాధించారు.

84 శాతం ఉత్తీర్ణత



అంజలి కుమారి 518 మార్కులు



కె. మారుతి 515 మార్కులు



పి. ప్రణీత్ 511 మార్కులు



రిజ్వానా 504 మార్కులు

మోతీనగర్: మూసాపేట డివిజన్ బబ్బుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 50 మందికి 42 మంది ఉత్తీర్ణత సాధించారు. 84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం వకుళాదేవి తెలిపారు. కె. అంజలి కుమారి 518, కె. మారుతి 515, పి. ప్రణీత్ 511, రిజ్వానా 504 మార్కులు పొంది స్కూల్ టాపర్లుగా నిలిచారు.

ఎల్లమ్మబండలో 81.3 శాతం ఉత్తీర్ణత

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలోని జడ్పీహెచ్‌లో 75 మందికి 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 81.3 శాతం ఉత్తీర్ణత శాతం పొందినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. తెలుగు మీడియంలో 418 మార్కులతో ఎండీ కైఫ్, ఎం. జశ్వంత్ 408 మార్కులు, ఇంగ్లిష్ మీడియంలో రుమన్నాబేగం 545, ఎండీ చాందిని 535 మార్కులు, ఇ.సాయి కృష్ణ 527, జి. అంకిత 520, ఎస్. బిందు 510, పి. చరిత 503, సమీరా ఫాతిమా 503 మార్కులు సాధించారు.

బాలానగర్ జిల్లా పరిషత్ స్కూల్‌లో..



ప్రజ్వలిక 543/600

బాలానగర్: బాలానగర్‌లోని జిల్లా పరిషత్ విద్యార్థిని పి. ప్రజ్వలిక 543 మార్కులతో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 3వ ర్యాంకర్‌గా నిలిచింది. బాలానగర్ ప్రభుత్వ పాఠశాలలో 73 మంది విద్యార్థులు పరీక్షలకు 62 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలలో ప్రథమంగా 543 మార్కులతో ప్రజ్వలిక టాపర్‌గా నిలిచింది.

కూకట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో..



బిందుశ్రీ 549



అమృతవల్లి 542

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో తెలుగు మీడియంలో 37 మందికి 26 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లిష్ మీడియంలో 141 మంది విద్యార్థులకు 95 మంది ఉత్తీర్ణులయ్యారు. బిందుశ్రీ 549 మార్కులు, అమృతవల్లి 542 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌లుగా నిలిచారు.



అందరి ప్రోత్సాహంతోనే..

సైంటిస్టు కావాలని నా కోరిక. తండ్రి హమాలి పని, తల్లి కంపెనీలో పని చేస్తారు. పెద్ద చదువులు చదివి వారిని బాగా చూసుకుంటా. తల్లిదండ్రులు సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మార్కులు సాధించాను.

– సోనియా, మూసాపేట బాలికల పాఠశాల, మండల టాపర్



సివిల్ ఇంజినీర్ లక్ష్యం

నాన్న భవన నిర్మాణంలో మేస్త్రిగా పనిచేస్తారు. అమ్మ కూడా నాన్నతోనే పనికి వెళ్లి నన్ను చదివిస్తున్నారు. మంచిగా చదువుకొని సివిల్ ఇంజినీర్ కావాలన్నది నా లక్ష్యం. సివిల్ ఇంజినీర్ అయ్యాక భవన నిర్మాణం చేస్తూ అమ్మానాన్నను కష్ట పడకుండా చూసుకుంటా.

– త్రివేణి, మూసాపేట బాలికల పాఠశాల,మండల సెకండ్ ర్యాంకర్

బూత్‌ల వారీగా పార్టీని బలోపేతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న శేఖర్, మాధవరం కాంతారావు, కార్యకర్తలు

కూకట్‌పల్లి: బూత్‌ల వారీగా పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ నాయకులు అన్నారు. బుధవారం బీజేపీ బాలాజీనగర్ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి. శేఖర్, గౌరవ అతిథిగా బీజేపీ కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు హాజరై మాట్లాడారు. పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలను సమిష్టిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో వెంకటేశ్వర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, అనిల్, సంతోష్, శ్రావణ్, వేణు గోపాల్, రాములు, సూరిబాబు, ప్రేమ్, గణేష్, వెంకటరమణ, కల్యాణ్, శ్రీనివాస్, శివ, రేణుక, లక్ష్మి, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేసిన సేవలు గుర్తింపునిస్తాయి



శానిటరీ జవాన్ గజేందర్‌బాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: రిటైర్మెంట్ అనేది వయస్సుకు మాత్రమేనని, ప్రజాసేవకు కాదని, చేసిన సేవలు గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో శానిటేషన్ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్న గజేందర్ బాబు ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం సర్కిల్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నలభై ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తున్న గజేందర్ బాబు మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు మల్లారెడ్డి, నరసింహ, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- జగద్గిరిగుట్ట కొండపై పరశురాముడి దేవాలయంలో స్వామి వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న కమిటీ హాల్‌కు ఆయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య తదితరులు పాల్గొన్నారు.
- గాజులరామారం డివిజన్ మహాదేవపురంలో షిరిడీ సాయిబాబా ఆలయ 13వ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. 'ప్రతీ ఒక్కరిని సమానంగా చూసే మనసు పెంచుకో' అనే బాబా బోధనలను భక్తులు అనుసరించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాలుడిని వసతి గృహానికి తరలింపు

దుండిగల్: తప్పిపోయిన బాలుడిని దుండిగల్ పోలీసులు చేరదీసి హోమ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. దుండిగల్ ఔటర్‌రింగ్ రోడ్డు ఎగ్జిట్ వద్ద ఓ గుర్తు తెలియని బాలుడు(05) తిరుగుతున్నాడు. సమాచారం అందుకున్న స్థానికులు పోలీసులు అక్కడికి చేరుకుని బాలుడిని స్టేషన్‌కు తీసుకొచ్చారు. వివరాలు అడుగగా సమాధానం చెప్పలేకపోయాడు. దీంతో బాలుడిని అల్వాల్‌లోని బాలుర వసతి గృహానికి తరలించారు. బాలుడి సమాచారం తెలిసిన వారు 8712568303, 7780553785 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

గంజాయి విక్రయిస్తున్న ఆరుగురి రిమాండ్



మూసాపేట: గంజాయి సేవిస్తూ సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయిని కూకట్‌పల్లిలో విక్రయిస్తున్న ఆరుగురిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కిలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన బలుస సాయి (24) డ్రైవింగ్ చేస్తూ జీడిమెట్లలోని ఎస్ఆర్ నాయక్ కాలనీలోని జనప్రియ అపార్టుమెంట్‌లో నివాసముంటున్నాడు. వరంగల్ జిల్లాకు చెందిన పల్లె ప్రశాంత్ (26), మాదారపు వంశీ (19) మూసాపేట ప్రగతినగర్‌లో నివాసముంటున్నాడు. వరంగల్‌కు చెందిన ఎదునూరు విష్ణు (21) విద్యార్థి కూకట్‌పల్లిలో నివాసముంటున్నాడు. నాగర్‌కర్నూల్‌కు చెందిన రాసమల్ల ఆంజనేయులు (22) రాపిడో బైక్ నడిపిస్తూ ఎల్‌బీ నగర్‌లో నివాసముంటున్నాడు. నాగర్‌కర్నూల్‌కు చెందిన బొచ్చు వెంకటేష్ (21) రాపిడో డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. ఆరుగురిలో సాయి, వెంకటేష్, ఆంజనేయులు ఒకే గ్రామానికి చెందిన వారు. విష్ణు, ప్రశాంత్ సమీప గ్రామాలకు చెందిన వారు. వంశీ విష్ణు బంధువు. జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి వేరు వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నారు. గంజాయి సేవిస్తూనే అమ్మి మరింత డబ్బు సంపాదించవచ్చని అనుకున్నారు. మహారాష్ట్రలోని వాద్యనాథ్, పార్లి గ్రామంలో అంజద్ అనే చిరువ్యాపారస్తుడి వద్ద 75 గంజాయి ప్యాకెట్ల (సుమారు కిలో)ను కొనుగోలు చేసి తిరిగి కూకట్‌పల్లికి 29వ తేదీన చేరుకున్నారు. అనంతరం కూకట్‌పల్లిలోని జడ్పీహెచ్‌ఎస్ స్కూలు సమీపంలో గంజాయిని విక్రయిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు కూకట్‌పల్లి పోలీసులు పాఠశాల సమీపంలోనే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. కిలో గంజాయి, 5 సెల్‌ఫోన్లు, కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి నిందితులను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బాలానగర్: బాత్‌రూమ్‌లో కిందపడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. రంగారెడ్డి నగర్‌లో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఛత్రపాల్ (47) తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. డ్యూటీకి వెళ్లేందుకు సిద్ధమవుతూ బాత్‌రూమ్‌కు వెళ్లి కిందపడ్డాడు. అపస్మారక స్థితిలో వెళ్లడంతో గమనించి కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టీజీఐసీ చొరవతో అద్భుత విజయం

టీజీఐసీ సీఈఓ మెరాజ్ ఫహీమ్

రాయదుర్గం: తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) చొరవతోనే అద్భుతమైన విజయం సాధిస్తోందని టీజీఐసీ సీఈఓ మెరాజ్ ఫహీమ్ పేర్కొన్నారు. హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీవర్క్స్‌లోని టీజీఐసీ కార్యాలయంలో రెండవ దశలో టీజీఐసీతో మరో 9 కళాశాలలతో ఒప్పందం కుదుర్చుకున్నారు. టీజీఐసీ సీఈఓ మెరాజ్‌ఫహీమ్ సమక్షంలో ఒప్పందంపై అధికారులు, కళాశాలల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని 30 జిల్లాల్లో టీజీఐసీ కార్యక్రమాలు ప్రభావవంతమైన వ్యాప్తి చెందుతోందన్నారు. మొదటి దశలో 18 కళాశాలలతో ఒప్పందం కుదుర్చుకున్నామని, ప్రస్తుతం రెండవ దశలో 9 కళాశాలలతో ఒప్పందం కుదుర్చుకున్నామని ఆయన వివరించారు. ఈ ఒప్పందాలతో తెలంగాణ రాష్ట్ర మంతటా బలమైన, సమగ్ర ఆవిష్కరణ, పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి టీజీఐసీ నిబద్ధతను నొక్కి చెబుతుందన్నారు.

గీతాంజలి మోడల్ హైస్కూల్ విజయదుందుభి



విద్యార్థి జస్వంత్‌ను అభినందించిన కరస్పాండెంట్ రవిబాబు

కూకట్‌పల్లి: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కేపీహెచ్‌బీ కాలనీ, 7వ ఫేజులోని గీతాంజలి మోడల్ హైస్కూలు విద్యార్థులు విజయదుందుభి మోగించారు. 50 శాతం పైగా విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. స్కూల్ టాపర్‌గా జస్వంత్ 570 మార్కులు సాధించాడు. స్కూల్ కరస్పాండెంట్ రవిబాబు విద్యార్థి జస్వంత్‌ను అభినందించారు.

భూములకు రక్షణ కవచంలా భూ భారతి చట్టం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి: భూ భారతి చట్టం భూములకు రక్షణ కవచం లాంటిదని, రైతులకు భూ భద్రత కల్పిస్తుందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. బుధవారం శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కార్యాలయంలో భూ భారతి చట్టం -2025పై అవగాహన సదస్సులో రాజేంద్రనగర్ ఆర్‌డీఓ వెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి ఆర్‌ఓఆర్ నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యలకు పరిష్కారం చూపుతాయని తెలిపారు. భూ భారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ చాలా కీలకమని, ఆర్‌డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలో అప్పీల్ చేసుకునేందుకు వీలుంటుందన్నారు. భూ వివాదాలకు స్థానం లేకుండా భూమి హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ కర్తవ్యమన్నారు. గతంలో భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, 90 శాతం సమస్యలు తహసీల్దార్ వద్దే పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించుకోవాలని ఆయన సూచించారు. నానక్‌రాంగూడ సర్వే నెంబర్ 149లో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఏడు ఎకరాల భూమి రాత్రికి రాత్రి చేతులు మారిందన్నారు. అక్రమంగా జీఓ నెంబర్ 59లో క్రమబద్ధీకరించారని ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్వే నెంబర్ 101లో 250 గజాల స్థలం ఉంటే 750 గజాలకు పట్టాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. వందల కోట్ల విలువైన స్థలాన్ని క్రమబద్ధీకరించిన అధికారులు, కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లిలో పెద్ద సంఖ్యలో ల్యాండ్‌గ్రాబర్స్ ఉన్నారని, రెవెన్యూ అధికారులు సీరియస్‌గా తీసుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ధరణి, ప్రస్తుతం ఉన్న భూ భారతి చట్టాల మధ్య వ్యత్యాసాలను, మార్పులను, నూతన చట్టంలోని సవరణలను ఆర్‌డీఓ వెంకట్ రెడ్డి వివరించారు. నాలా కన్వర్షన్, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, కెడస్ట్రల్ మ్యాప్‌ల సమస్యలపై భూ భారతిలో ఎలాంటి పరిష్కారాలు చూపారని పలువురు బిల్డర్లు సందేహాలను వెలిబుచ్చారు. గ్రామాల మధ్య ఉన్న ఓవర్ లాపింగ్, ప్రొహిబిటెడ్ స్థలం ఉంటే మొత్తం సర్వే నెంబర్ బ్లాక్ చేస్తున్నారని బిల్డర్లు పేర్కొన్నారు.. సామాన్యులు, బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి, కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, పులపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్, నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి జెడ్‌సీగా హేమంత్

గచ్చిబౌలి: జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కమిషనర్‌గా హేమంత్ సహదేవ్‌రావు భోర్ఖాడే బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ జెడ్‌సీగా ఉన్న ఉపేందర్‌రెడ్డిని హెచ్‌ఎండీఏ సెక్రటరీగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో హేమంత్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ వైద్య సేవల సదుపాయాల అభివృద్ధి సంస్థ (టీజీఎంఐడీసీ) ఎండీగా పని చేస్తున్న ఆయనను జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్‌గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. 2018 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి హేమంత్ గతంలో కొమురంభీం కలెక్టర్‌గా, జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ జోన్‌లో పని చేసిన అనుభవం ఉంది.